అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

సంపుటి - 2 సంచిక -166 గురువారం18 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -6 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




యూరియా సరఫరాలో ముందుచూపు లేని కేంద్రం

WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103

# సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి

పబ్లిక్ గార్డెన్స్ లో జరిగిన ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర అపూర్వమన్న సీఎం

అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని వెల్లడి

రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్న సీఎం



హైదరాబాదు **సెప్టెంబర్17(జర్నలిస్ట్ వార్త):** పజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనది. సాయుధ పోరాటస్ఫూర్తితో నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టాం అని అన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావులేదు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్‌మోడల్‌గా ఉన్నాం. ఉన్నత చదువుల ద్వారా మన యువత సత్తా చాటాలి. భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు మారబోతున్నాయి. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తెస్తున్నాం అని అన్నారు. సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సత్తాచాటారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తాం. రైతుల కోసం తెచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని అన్నారు. ఏ రాష్ట్రం చేయని విధంగా వారికి మేలు చేస్తున్నాం. మిగతాది 2లో...



# పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

## పాక్ అణుబెదరింపులకు లొంగేది లేదు

ఆపరేషన్ సిందూర్‌తో మన సత్తా చాటాం

మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ

భోపాల్, **సెప్టెంబర్17(జర్నలిస్ట్ వార్త):** నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం అని మోదీ అన్నారు. మిగతాది 2లో...



# తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా..

అదే పోరాట స్ఫూర్తితో కాంగ్రెస్ నియంతృత్వంపై పోరు

తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఎగరేసిన కెటిఆర్

హైదరాబాద్ **సెప్టెంబర్17(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం అన్నారు. మిగతా 2లో...



# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ...

'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ)గా నామకరణం

పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ మల్లన్న

అధ్యక్షుడిగా మల్లన్న, ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం

ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం

2లో.





# భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది

## తెలంగాణ విమోచన దినోత్సవంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్



దేశ చరిత్రలో ఆపరేషన్ పోలో అతి ప్రధాన ఘట్టం

నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్

ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు బుద్ది చెప్పాం

హైదరాబాద్, **సెప్టెంబర్17(జర్నలిస్ట్ వార్త):** నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారు. వారి ఆగడాలు తట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థత వల్ల హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసింది. ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టం. మిగతాది 2లో...

# ఇకపై కొత్త ఈవీఎం బ్యాలెట్ పేపర్లు..

తొలిసారిగా బీహార్ ఎన్నికల్లో అమలు



# విద్యావిధానంలో సమూల మార్పులు

పేదరిక నిర్మూల జరిగేలా ఉండాలి

దేశానికి రోల్‌మోడల్‌గా తీర్చి దిద్దండి

అధికారులకు సిఎం రేవంత్ సూచన



# ఆరోగ్యశ్రీని నిలిపి వేయడం తగదు

గత తొమ్మిదిన్నరేళ్లలో చేయని సమ్మె ఇప్పుడే ఎందుకు

పేదలకు వైద్యం ఆపడం సరికాదు

ప్రైవేట్ ఆస్పత్రులకు మంత్రులు దామోదర,పొన్నం సూచన



# భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది

(మొదటి పేజి తరువాయి)

పటేల్ ముందు నిజాం తన ఓటమిని ఒప్పుకొన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధర్మ మార్గంలోనే నడుస్తాం. జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. పటేల్ కలలుగన్న దేశాన్ని నిర్మించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటు-న్నారు. ఆర్టికల్ 370ని తొలగించి జమ్మూకశ్మీర్‌ను అభివృద్ధి చేస్తున్నాం. మనలో ఎన్ని విభేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాట. దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలమంతా ఏకతాటిపైకి వస్తాం. ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదు. ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో మన సైనికులు సత్తా చాటారు. ఉగ్రవాది మసూద్ అజార్ కుటుంబ సభ్యులను హతమార్చాం. పహల్గాంలో మతం పేరు అడిగి మరీ చంపిన వారికి బుద్ధి చెప్పాం. ఆపరేషన్ సిందూర్‌లో భారత శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసింది. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చాం. ఆపరేషన్ సింధూర్ ముగియలేదు. ఇప్పుడు చిన్న పాజ్ మాత్రమే. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని రాజ్‌నాథ్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి రాజ్ నాథ్ సింగ్ నివాళులర్పించారు. పటేల్ కలలు కన్న దేశాన్ని నిర్మించేందుకు భారత్ ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, ఆర్టికల్ 370 తొలగించి జమ్మూకశ్మీర్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. మనలో ఎన్ని భేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాటని, దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలంతా ఒక్కతాటికిపైకి వస్తామని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తో భారత్ శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసిందని ప్రశంసించారు. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చామని గర్వాన్ని వ్యక్తం చేశారు.




మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నామని తెలుసుకోవాలని, ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు పల్లెలపై పడి దోచుకున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామాలపై పడి హత్యలు, అత్యాచారాలు చేశారన్నారు. కర్ణాటక, మహారాష్ట్రలో ముక్తి దివస్ చేసుకుంటే.. ఇక్కడెందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. పేర్లు మార్చి కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలు వేడుకలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. మజ్లిస్‌కు భయపడి చరిత్రను కనుమరుగు చేస్తున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ ఆదేశాలతో విమోచన దినోత్సవాన్ని కేంద్రం అధికారికంగా నిర్వహిస్తోందని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వారిని కేంద్రం గుర్తించి గౌరవిస్తుందని చెప్పారు. నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు ఎంతో మంది ప్రాణాలు అర్పించారన్నారు. ఆపరేషన్ పోలోతో సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్‌కు విముక్తి కల్పించారని వివరించారు. నిజాం నిరంకుశ పాలన తలచుకుంటే ప్రజల రక్తం మరుగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఉర్దూను ప్రజలపై రుద్దేందుకు నిజాం ప్రయత్నించారన్నారు. బలవంతపు మతమార్పిడులు చేశారని.. మతం మారని వారికి ఎక్కువ పన్నులు వేసి ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. ఓటు- బ్యాంకు రాజకీయాలతో రాష్ట్ర పాలకులు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటు-లో రాజ్‌నాథ్ సింగ్ ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు.

# సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది

(మొదటి పేజి తరువాయి)

ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించాం. సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' వల్ల రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. మా ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తెచ్చి సమర్థంగా అమలు చేస్తున్నాం. పేదల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం. పేదలకు సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు. దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాం. 904 టీఎంసీల సాధనకుట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపిస్తాం. కృష్ణా జలాల హక్కుల కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తాం. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసి ఫ్లోరైడ్ సమస్య పరిష్కరిస్తాం. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా వెనకడుగు వేసేది లేదన్నారు. హైదరాబాద్ అంటేనే ఒక బ్రాండ్. ఈ నగరాన్ని గేట్‌వే ఆఫ్ వరల్డ్‌గా తీర్చిదిద్దుతాం. 2047 నాటికి మన రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలి. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకొస్తున్నాం. కాలుష్యం లేని నగరంగా మారుస్తున్నాం. మూసీ నది పక్కన జీవించే పేదలకు మంచి జీవన ప్రమాణాలు కల్పిస్తాం. ఈ

పరిధిలో ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పర్యాటకులను ఆకర్షించేలా మూసీ నదిని మారుస్తాం. ఈ ఏడాది డిసెంబర్ 9 లోగా అనేక అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం అని అన్నారు. త్వరలోనే మెట్రో విస్తరణ పనులు ప్రారంభిస్తాం. తెలంగాణ అంటేనే పోరాటాలు, త్యాగాలకు వేదిక. యువత పాలిట శాపంగా మారిన డ్రగ్స్ సమస్యను అరికడతాం. మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి. వీటిని అరికట్టడంలో మన పోలీసులు సత్తా చాటారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నాం. డిసెంబర్ 9న రాష్ట్ర ప్రజలకు దీన్ని అందిస్తాం. దేశానికి గొప్ప నగరం నిర్మించాలనే ఉద్దేశంతో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ తెస్తున్నాం. దీంతో రాష్ట్ర ఆదాయం బాగా పెరుగుతుంది. రీజినల్ రింగ్ రోడ్డు కూడా అభివృద్ధి సూచిక కానుంది. 12 రేడియల్ రోడ్లు వేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిది 1948, సెప్టెంబర్ 17... ఈ పోరాటంలో ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛాపతాకను ఎగుర వేసిన రోజు.. ఈ గడ్డపై రాచరికానికి గోరీ కట్టి... ప్రజా పాలనకు హారతి పట్టిన రోజు సెప్టెంబర్ 17.. అందుకే ఇది ప్రజా పాలన దినోత్సవం.. రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వేచ్ఛ మన జీవన విధానం.. ఆ స్వేచ్ఛా సాధనకు ప్రాణ త్యాగాలకు సైతం వెనుకాడని జాతి మనది.. అణచివేత, పెత్తందారీతనం, నియంతృత్వం, బానిసత్వం సంకెళ్లను బద్ధలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయడానికి ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను.. సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి.. అదే విధంగా డిసెంబర్ 7, 2023 స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరోమైలు రాయి.. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో మొదలైన స్వరాష్ట్ర ప్రస్థానం తిరిగి మళ్లీ నియంతృత్వ నిర్బంధంలోకి జారి పోయిన తీరు గడచిన పదేళ్లలో మనం చూశాం.. నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో నిన్నటి నియంతృత్వ పాలనను ఓడించి, ప్రజా పాలనను తెచ్చుకున్నాం అని అన్నారు. 77 ఏళ్ల తెలంగాణ ప్రస్థానాన్ని, పోరాట చరిత్రను, ఇక్కడ ఉద్భవించిన ఉద్యమాల సరళిని సంపూర్ణంగా ఆకళింపు చేసుకుని, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని మేం ఈ రోజు పరిపాలన చేస్తున్నాం.. అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావు లేదు.. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నాం. ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచననే ప్రమాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం.. తీసుకున్న నిర్ణయాలలో మంచి చెడులను విశ్లేషించే అవకాశం ఇస్తున్నాం.. తప్పులుంటే దిద్దుకుంటు-న్నాం. మంచి చేయడమే బాధ్యతగా భావిస్తున్నాం అని సిఎం రేవంత్ వివరించారు. అలాగే అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ- పడాలన్న తపనతో పని చేస్తున్నాం.. ప్రతి పేదవాడి మొఖంలో ఆనందమే లక్ష్యంగా సంక్షేమ చరిత్రను తిరగ రాస్తున్నాం.. ఏడు దశాబ్దాలుగా తెలంగాణ ఆశిస్తోన్న స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే మా ప్రభుత్వ ప్రథామిక ఎజెండా.. అభివృద్ధిలోనే కాదు... స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం విషయంలో కూడా తెలంగాణ దేశానికి రోల్ మోడల్ గా ఉంటు-ంది.. విద్యనే మన విజయానికి వజ్రాయుధం అని మేం నమ్ముతున్నాం.. గొప్ప విజన్ తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల ఆలోచన చేశాం.. భవిష్యత్ లో తెలంగాణ విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ఈ స్కూళ్లు కేంద్రాలుగా మారబోతున్నాయి.. విద్యపై మేం చేస్తున్న వ్యయం ఖర్చు కాదు.. భవిష్యత్ తెలంగాణకు పెట్టుబడిగా మేం భావిస్తున్నామని అన్నారు. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇన్నోవేషన్ కు పెద్దపీట వేస్తున్నాం.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-, తెలంగాణ రైజింగ్ 2047 రాష్ట్రాన్ని సగర్వంగా నిలబెట్టే ప్రయత్నం

చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అంతకుముందు అమరుల స్థూపం వద్ద నివాళి అర్పించారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

# తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా..

(మొదటి పేజి తరువాయి)

మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కొందరు విమోచనం అని, మరికొంత మంది విలీనం అని, ఇంకొంత మంది విద్రోహమని రకరకాలుగా అనవచ్చు గాక, కానీ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్షలాది మంది పాల్గొని వేలాది మంది అసువులు భాసారు. ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు వచ్చాయంటే ఆనాటి అమరవీరుల త్యాగాలు మనందరికి ఆదర్శం. వారందరికి బీఆర్ఎస్ తరపున, కేసీఆర్, ప్రతి గులాబీ సైనికుడి తరపున వారి అమరత్వానికి శిరసు వంచి వినమ్రంగా నివాళులర్పిస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. సాయుధ పోరాటం నుంచి మొదలుపెడితే తొలి దశ తెలంగాణ ఉద్యమమైనా, ఆ తర్వాత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన మలిదశ పోరాటమైనా, ఇవాళ్టికి కూడా ఈ నియంతృత్వ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమైనా.. వీటన్నింటికి బీజం పడ్డది తెలంగాణ



సాయుధ పోరాటంతోనే. ఒక షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, ఆరుట్ల కమలమ్మ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, రావి నారాయణరెడ్డి లాంటి ఎంతో మంది పెద్దలు ఆనాడు పోరాట స్ఫూర్తితో బండెనక బండికట్టి అని అద్భుతమైన కవితలు రాశారు. ఆ పెద్దల స్ఫూర్తితో, మరి భవిష్యత్‌లో కూడా ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్మిస్తూ తెలంగాణలో తిరిగి సంక్షేమ రాజ్యం రావాలని, రైతు రాజ్యం రావాలని, తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామ్య వాతావరణం రావాలని ఆశయంతో కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా మా విద్యార్థి తమ్ముళ్లు, చెల్లెళ్లు పోరాడుతున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్-1 పోస్టుల భర్తీలో విఫలమైంది. ఈ క్రమంలో దిక్కుతోచక రౌండ్ టేబుల్ సమావేశం పెట్టు-కుంటే నియంతృత్వ పోకడలతో విద్యార్థులతో అరెస్టు చేస్తున్న దుర్మార్గమైన వ్యవస్థ మన కళ్ల ముందున్నది. రైతులు ఇవాళ అల్లాడిపోతుంటే వారిని పట్టించుకోకుండా ఒలింపిక్స్ గురించి మాట్లాడుకుంటున్న ఒక నీతిమాలిన ప్రభుత్వం మన రాష్ట్రంలో ఉన్నది. ఇలాంటి నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం. కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఒకరు విమోచనం, ఒకరు విలీనం, ఒకరు విద్రోహం అనొచ్చు.. కానీ రాచరిక వ్యవస్థలో నుంచి ప్రజాస్వామిక వ్యవస్థలోకి సమైక్యమైన రోజు కాబట్టి జాతీయ సమైక్యతా దినోత్సవంగా పాటిస్తున్నాం. గతంలో ప్రభుత్వంలో కూడా ఈ విధంగానే పిలిచాం. ఆ రోజు జెండా ఎగురవేశాం.. ఇవాళ కూడా జెండా ఎగురవేశాం. ఆనాటి పోరాట యోధుల త్యాగాల సాక్షిగా తెలంగాణ బిడ్డలు మరోసారి పోరాటం చేయవలసిన అవసరం ఉన్నది అని కేటీఆర్ గుర్తు చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు కెఇఆర్ సురేశ్ రెడ్డి, మధుసూధనాయారి, గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్ తదితర పలువురు నేతలు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ...

## 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ)గా నామకరణం

హైదరాబాద్ **సెప్టెంబర్17(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ రాజకీయ యవనికపై మరో కొత్త పార్టీ ఆవిర్భవించింది. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించారు. 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ) పేరుతో తమ పార్టీని ప్రజల ముందుకు తీసుకొచ్చినట్టు ఆయన అధికారికంగా ప్రకటించారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఉన్న తాజ్ కృష్ణా హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ ప్రకటన చేశారు.ఈ సందర్భంగా పార్టీ జెండాను కూడా తీన్మార్ మల్లన్న ఆవిష్కరించారు. ఎరుపు, ఆకుపచ్చ రంగుల కలయికతో ఈ జెండాను రూపొందించారు. పార్టీ స్థాపనతో పాటు, కీలకమైన రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా ఆయన ప్రకటించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా తీన్మార్ మల్లన్న బాధ్యతలు చేపట్టనున్నారు. పార్టీ కార్యకలాపాలను ముందుకు నడిపించేందుకు వర్కింగ్ ప్రెసిడెంట్లుగా మాదం రజినీ కుమార్ యాదవ్, సూదగాని హరిశంకర్ గౌడ్‌లను నియమించారు. అలాగే, పార్టీ ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం కల్పించారు. వట్టే జానయ్య యాదవ్, సంగెం సూర్యారావు, పల్లెబోయిన అశోక్ యాదవ్, జ్యోతి పండల్‌లను ప్రధాన కార్యదర్శులుగా నియమిస్తున్నట్టు మల్లన్న వెల్లడించారు. త్వరలోనే పార్టీలో యువతకు పెద్దపీట వేస్తామని తెలిపారు. మిగిలిన విభాగాలకు సంబంధించిన కార్యవర్గాలను కూడా త్వరలోనే ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

(మొదటి పేజి తరువాయి)

దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. అణు ముప్పులకు నవ భారతం భయపడదని మోదీ అన్నారు. ఇది నవభారతం. ఎవరికీ భయపడదు. శత్రువుల భూభాగంలోకి వెళ్లి వారిని మన బలగాలు మట్టుపెట్టాయి. అణుబెదిరింపులకు తలొగ్గదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ అణు బెదిరింపులపై మరోసారి స్ట్రాంగ్

వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ తో భారత్ గట్టి బదులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు కథనాలు వచ్చాయి. తాజాగా ఈ విషయాన్ని జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ అంగీకరించిన సంగతి తెలిసిందే. భారత్ ఆర్మీ తమ రహస్య స్థావరాల్లోకి ప్రవేశించి ఎలా దాడులు చేసిందనే విషయాలను వెల్లడించాడు. పాకిస్థాన్ బుద్ధిని వారు బయటపెట్టారంటూ దీనిని ఉద్దేశించి మోదీ వ్యాఖ్యలు చేశారు. పుట్టిన రోజున మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తోన్న ప్రధాని మోదీ.. స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్, రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను ప్రారంభించారు. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ పథకాలను తీసుకొచ్చారు.

# ఆరోగ్యశ్రీని నిలిపి వేయడం తగదు

హైదరాబాద్ **సెప్టెంబర్17(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను యథాతథంగా కొనసాగించాలని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్‌ను తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కోరారు. గత తొమ్మిదిన్నరేళ్లలో చేయని సమ్మె ఇప్పుడు ఎందుకు చేయాల్సి వస్తోందని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో నెలకు రూ.50కోట్లు కూడా రిలీజ్ అవ్వలేదు. మేం రూ.100 కోట్లు- ఇచ్చేందుకు అంగీకారం తెలిపాం. ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో లేకపోవడంతో మేం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు- చేసుకుంటున్నాం. ప్రజలకు ఆరోగ్య సేవలో ఎలాంటి అంతరాయం కలగదని దామోదర రాజనర్సింహ తెలిపారు. ఆరోగ్య శ్రీ సేవలు పునరుద్ధరించాలని ప్రైవేటు- హాస్పిటల్ యాజమాన్యాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య శ్రీ నిలిపి వేయడం వల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ఆరోగ్య శ్రీ ఉచిత పరిమితి రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచడంతో పాటు- ప్రైవేటు- ఆసుపత్రులకు రూ.1,779 కోట్లు- చెల్లించినట్లు- తెలిపారు. 2014-23 నవంబర్ వరకు సగటు-న నెలకు రూ.57 కోట్ల చెల్లించగా 2023 డిసెంబర్ నుంచి 2024 డిసెంబర్ వరకు సగటు-న రూ.75 కోట్లు- చెల్లించినట్లు- చెప్పారు. మంత్రి దామోదర రాజనర్సింహ ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలతో ఎప్పటికప్పుడు సంప్రదింపు లు జరుపుతున్నారని, ఇప్పటికే రూ.100 కోట్లు- విడుదల చేసినట్లు- చెప్పారు. పెండింగ్ డబ్బులు విడతల వారిగా చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినందున.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలని ప్రైవేటు- హాస్పిటల్ యాజమాన్యా లను కోరారు.

# ఇకపై కొత్త ఈవీఎం బ్యాలెట్ పేపర్లు.. తొలిసారిగా బీహార్ ఎన్నికల్లో అమలు

**సెప్టెంబర్17(జర్నలిస్ట్ వార్త):**
దేశంలో ఎన్నికల ప్రక్రియను మరింత సులభతరం చేసే దిశగా కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) మరో కీలక సంస్కరణకు శ్రీకారం చుట్టింది. ఓటర్లకు మరింత స్పష్టమైన, సౌకర్యవంతమైన ఓటింగ్ అనుభవాన్ని అందించే లక్ష్యంతో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఈవీఎం) బ్యాలెట్ పేపర్ల డిజైన్, ముద్రణలో పలు మార్పులు చేస్తూ కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ నూతన విధానాన్ని తొలిసారిగా బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అమలు చేయనున్నట్లు స్పష్టం చేసింది. **ఓటర్ల**
ఈ కొత్త నిబంధనల ప్రకారం, ఇక మీదట ఈవీఎంపై ఉండే బ్యాలెట్ పేపర్‌పై అభ్యర్థుల ఫోటోలు రంగుల్లో, మరింత పెద్దవిగా కనిపించనున్నాయి. ఫోటో కోసం కేటాయించిన స్థలంలో మూడు వంతుల భాగాన్ని ఆక్రమించేలా వీటిని ముద్రిస్తారు. దీనివల్ల ఓటర్లు తమకు నచ్చిన అభ్యర్థిని సులభంగా గుర్తించేందుకు వీలవుతుంది. అభ్యర్థుల పేర్లను కూడా పెద్ద అక్షరాలతో, ఒకే రకమైన ఫాంట్‌లో ముద్రించడం ద్వారా చదవడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోనున్నారు. ముఖ్యంగా వృద్ధులు, దృష్టి సంబంధిత సమస్యలు ఉన్నవారికి ఈ మార్పులు ఎంతగానో ఉపయోగపడతాయని భావిస్తున్నారు.
బ్యాలెట్ పేపర్ల నాణ్యత విషయంలో కూడా ఈసీ ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. ఈ పేపర్ల కోసం 70 జీఎస్ఎం నాణ్యత కలిగిన కాగితాన్ని ఉపయోగించనున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ప్రత్యేకంగా పింక్ రంగు పేపర్‌ను వాడాలని ఈసీ నిర్దేశించింది. దీనికి నిర్దిష్టమైన ఆర్‌జీబీ విలువలను కూడా కేటాయించింది. అంతేకాకుండా, అభ్యర్థుల సీరియల్ నంబర్లను అంతర్జాతీయ అంకెల రూపంలోనే (1, 2, 3...) ముద్రిస్తారు. ఈ మార్పులన్నీ ఓటింగ్ ప్రక్రియలో స్థిరత్వాన్ని తీసుకురావడంతో పాటు ఓటర్లలో ఎలాంటి గందరగోళానికి తావులేకుండా చేస్తాయని అధికారులు తెలిపారు. **సంస్కరణల్లో భాగంగానే ఈ మార్పులు**ఓటర్ల సౌలభ్యాన్ని పెంచేందుకు, ఎన్నికల ప్రక్రియను మరింత సరళతరం చేసేందుకు గత ఆరు నెలల్లో తాము చేపట్టిన 28 సంస్కరణల్లో ఇదొక భాగమని ఎన్నికల సంఘం ఓ ప్రకటనలో పేర్కొంది. "ఈ అప్‌గ్రేడెడ్ ఈవీఎం బ్యాలెట్ పేపర్లను బీహార్‌తో ప్రారంభించి, రాబోయే అన్ని ఎన్నికల్లో ఉపయోగిస్తాం" అని ఈసీ వెల్లడించింది.

# విద్యావిధానంలో సమూల మార్పులు

## దేశానికి రోల్‌మోడల్‌గా తీర్చి దిద్దండి - అధికారులకు సిఎం రేవంత్ సూచన

హైదరాబాద్ **సెప్టెంబర్17(జర్నలిస్ట్ వార్త):** విద్యావిధానంలో సమూల మార్పులు, ప్రక్షాలళనకు నిర్ణయం తీసుకున్నామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యా విధానంలో మార్పులతో పాటు పేదరిక నిర్మూలన జరగాలని అన్నారు. అంతేగాకుండా తెలంగాణ విద్యావిధానం దేశానికి రోల్ మోడల్ కావాలని అన్నారు. తెలంగాణ నూతన విద్యా విధానంపై సిఎం సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గం అని అంతర్జాతీయ స్థాయికి మన విద్యా విధానం సరితూగట్లేదని తెలియజేశారు. ఏటా లక్షా 10 వేల మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు వస్తున్నారని, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లతో 15 శాతం మందికే ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. విద్యాశాఖ కు రూ. 21 వేల కోట్లు- కేటాయిస్తే.. 98 శాతం జీతాలకే పోతోందని, విద్యా విధానంలో మార్పులు తీసుకురావడమే తన ధ్యేయం అని పేర్కొన్నారు. 73 లక్షల మంది యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే తన లక్ష్యం అని దేశ విద్యా విధానాన్ని మార్చేలా తెలంగాణ విద్యా విధానం ఉండాలని అధికారులకు సూచించారు. పాఠశాల విద్యలో లోపాలున్నాయని, విద్యా అంశంలో రాజకీయ ఇబ్బందులు ఎదుర్కోవడానికి సిద్ధం అని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. సమీక్షలో కె. కేశవరావు, ఆకునూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సొసైటీ ల పేరుతో...
# కేంద్రాలలో డ్యూటీ చేస్తున్న ఖజానా..!

**జిల్లా సహకార అధికారుల కనుసనల్లోనే ఈ దందా..? - కేంద్ర ప్రభుత్వ సహకార సంఘాల వైపు రైతుల చూపు**

**జిల్లాలో 5 పిఏసిఎస్ పాలక వర్గాలు రద్దు -ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు ..!**




**మహబూబాబాద్ భ్యూరో/సెప్టెంబర్17(జర్నలిస్ట్ వార్త):** జిల్లాలో రైతు సహకార సంఘాల లో. 5 మండలాలలో తొర్రూరు, కేసముద్రం,కొరివి, నెల్లి కుదురు , బయ్యారం అవినీతి ఆరోపణలు వెలువడటంతో జిల్లా అధికారులు విచారణ జరిపి ఈ నెల 15న ఉన్న పాలక వర్గాలను ఎలిమినేట్ చేస్తూ,ప్రత్యేక అధికారులను నియమిస్తూ, ఉత్తర్వులు వెలువరించినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.వాటిలో బాగంగా, బయ్యారం రైతు సహకార సంఘంలో లోపా భూయిష్టమైన అనేక అక్రమాలు జరిగినట్లు అధికారుల పర్యవేక్షణలో వెల్లడైనట్లు, జిల్లా అధికారులు సొసైటీ పాలక వర్గం ను ఈనెల 15న రద్దు చేసినట్లు, ఆలస్యంగా వెలుగులోకి వచ్చి,సోషల్ మీడియాలో పోస్టులు చక్కర్లు కొడుతున్నాయి. స్థానికుల సమాచారం ,వివరాల ప్రకారం ప్రత్యేక కేడర్ డిప్యూటీ రిజిస్ట్రార్, జిల్లా సహకార అధికారి, మహబూబాబాద్ జిల్లా వారి ఉత్తర్వులు,

ప్రస్తుత కమిటీలో ఆధికారిక వ్యక్తిని నియమిస్తున్న అంశంపై, బయ్యారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) వ్యవహారాల నిర్వహణ కోసం ప్రత్యేక వ్యక్తిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయినట్లు తెలిసింది.సొసైటి రద్దు కావడానికి

ప్రస్తుత పర్సన్-ఇన్-ఛార్జ్ కమిటీ పనిచేయడంలో కొన్ని లొసుగులు, చట్టపరమైన విఘాతం, నిర్లక్ష్యం పలు అంశాల్లో తలెత్తాయని సమాచారం.పాత రుణాలలో మొత్తం 1440 సభ్యుల రైతులకు, రూపాయలు 3,89,30,246.64 బాకీగా ఉన్నాయి. ఇందులో రూ,,3,23,24,484.64 పై లీగల్ యాక్షన్ సొసైటీ తీసుకోలేదు. లాంగ్ టెర్మ్ రికవరీ శాతం (గిల్టీ) 0%. శాతం ఉన్నట్లు సమాచారం.ఫైనాన్సింగ్ బ్యాంకుతో డబ్బు , అప్పులు,అడ్వాన్స్‌లు తప్పుగా ఉన్నట్లు సమాచారం 2019-20, 2024-25 సంవత్సరాల్లో రూ. 28,30,617.26 తేడా ఉన్నట్లు సమాచారం రైతుల అప్పుల ఇతర డిఫాల్టర్ల జాబితా తయారు చేయలేదు, పబ్లిష్ చేయలేదని. ఈ వివరాలు ఆడిట్ లో చూపించిన లోపాలను చూపలేదని సమాచారం.

**కమిటీ మెంబర్స్‌లో వారికి సొసైటీకి డబ్బు బాకీ ఉన్న సభ్యులు ఉన్నారు.**

సండ్రీ డిబిటర్లు (స్టండరీ డిష్టర్సు ) ద్వారా మొత్తము రూపాయలు 9,24,794.36 రాబడి డబ్బులు జమ చేయలేదు. సొసైటీకి 2024-25లో రూపాయలు 33,06,563.62 నష్టాలు వచ్చాయి, ఘానా నష్టాలకు కారణం అభద్రంగా ఉంది. ప్రెసిడెంట్, సెక్రటరీ పై ఆరోపణలు వచ్చాయి. సిఈఓ రూపాయలు 1,51,100 సొసైటీ ఫండ్ ఫ్రాడ్ జరిగినట్లు సమాచారం.

స్టాక్ వెరిఫికేషన్ లో రూపాయలు 54,37,327.02 డిటెక్టివ్ స్టాక్ కనుగొనబడినట్లు సమాచారం.

జిల్లాలో సొసైటీ కేంద్రాలలో ఆర్థిక లావాదేవీలపై త్రైమాసికంగా జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయవలసి ఉన్న వారు రాజకీయ వత్తులకు లోబడి అవినీతి అక్రమాలను బయటకు పెట్టడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. విచారణ విచారణ పేరుతో రోజుల తరబడి విషయాన్ని దాస్తూ కాలం వెల్లబుచ్చుతున్నారని జిల్లా డిసిఓ అధికారులపై సొసైటీ డైరెక్టర్లు గురువుగా ఉన్నట్లు సమాచారం సంబంధిత సొసైటీలో చైర్మన్లు అక్రమాలకు పాల్పడితే సొసైటీ డైరెక్టర్లే నేరుగా ఫిర్యాదు చేసినా, జిల్లా డిసిఓ అధికారులు పట్టించుకోలేదని అపవాదులు ఉన్నాయి. దీనితో జిల్లాలో సొసైటీలు అంటేనే రైతులు పెదవి విరుస్తున్నారు ఇప్పటికైనా అధికారులు సొసైటీల బలోపేతం అయితేనే రైతుల సహాయ సహకారాలు అందుతాయ అని పలువురు భావిస్తున్నారు. సొసైటీ కేంద్రాలు రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండటంతో రైతుకు నేరుగా సేవలు అందించడంలో ప్రభుత్వం, అధికారులు విఫలం అవుతున్నట్లు సమాచారం. ఈ మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వం రైతు సహకార కేంద్రాలను ప్రతి గ్రామానికి ఏర్పాటు చేయాలని దానిలో రైతులను సభ్యులుగా చేస్తూ నేరుగా కేంద్ర ప్రభుత్వం నుండి ఆర్థిక ఫలాలు సబ్సిడీ ఇతర సేవలను రైతు నేరుగా ఉపయోగించి వెసులుబాటు కల్పిస్తున్నట్లు తెలుస్తుంది దీనిపై రైతులు ఎక్కువ మక్కువ చూపే అవకాశం ఉంది. దీనిపై అయిదు మండలాల పాలక మండలి, చైర్మన్, డైరెక్టర్ లు తమ రాజకీయ పలుకుబడితో ఎమ్మెల్యే,మంత్రులతో అధికారులకు ఫోన్ లో రాజకీయ పైరవీలు కొనసాగిస్తున్నట్లు సమాచారం.

దీనిపై మహబూబాబాద్ జిల్లా డిసిఓ వెంకటేశ్వర్ రావు జర్నలిస్ట్ వార్త ప్రతినిధి ఫోన్ లో వివరణ కోరగా ,బయ్యారం సొసైటీలో అక్రమాలు జరిగినట్లు విచారణ చేసి నిర్ధారణ జరిగిందని, ఇదే కాకుండా , కొరివి, తొర్రూరు నెల్లికుదురు ,కేసముద్రం,ఈనెల 15 పాలక మండలిని రద్దు చేసి, ప్రత్యేక అధికారులను నియమిస్తూ,ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు.పాలక మండలి, సొసైటీ చైర్మన్ మూల మధుకరెడ్డిని, తొలగించినట్లు తెలిపారు. బయ్యారంనకు ప్రత్యేక అధికారిని కోడేటి ఆదినారాయణను నియమించినట్లు తెలిపారు.ఇంకా విచారణ జరుగవలసి ఉన్నదని తెలిపారు.

# కల్లూరు లో ఘనంగా ప్రజా పాలనా దినోత్సవం

**- జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించిన జిల్లా కమిటీ ఫోరం ఉపాధ్యక్షురాలు బాగం నీరజ ప్రభాకర్ చౌదరి.**









**కల్లూరు/సెప్టెంబర్17 (జర్నలిస్ట్ వార్త):** ప్రజా పాలనా దినోత్సవ కార్యక్రమం పురస్కరించుకొని బుధవారం కల్లూరుమున్సిపాలిటీ లో సబ్ కలెక్టర్ కార్యలయం లో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ప్రభుత్వ మున్సిపల్ కార్యక్రమం లో మున్సిపల్ మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరావు, అలాగే తహసీల్దార్ పులి సాంబశివుడు,ఎంపీడీఓ చంద్ర శేఖర్,ఎస్సై డి హరిత లు జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యలయం లో వ్యవసాయ మార్కెట్ జిల్లా కమిటీ ఫోరం ఉపాధ్యక్షురాలు బాగం నీరజ ప్రభాకర్ చౌదరి జండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం పురస్కరించుకొని కార్యాలయం లో మార్కెట్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షురాలు నీరజ మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో భారత సైనిక బలగాల ముట్టడితో నిజాం నిరంకుశ పాలన నుండి సెప్టెంబర్ 17న తెలంగాణకు విముక్తి లభించిందని ఆమె తెలిపారు. అప్పటికే ఎంతోమంది తెలంగాణ సాయుధ పోరాట వీరులు నిజాం సంస్థానంపై యుద్ధాలు చేసి ప్రాణ త్యాగం చేశారని గుర్తుకు చేసారు.ఈ కార్యక్రమం లో ప్రభుత్వ అధికారులు, ప్రజా సంఘాలు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులుపాల్గొన్నారు.

# భారత యూనియన్ సైన్యం వేలాది మందిని
## ఊచ కోత కోస్తే విద్రోహం కాక విలీనం,విమోచన అవుతుందా..?

**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు, మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి బిక్షం**



**బయ్యారం/సెప్టెంబర్17( జర్నలిస్ట్ వార్త):**భారత యూనియన్ సైన్యం వేలాది మందిని ఊచ కోత కోస్తే విద్రోహం కాక విలీనం,విమోచన అవుతుందా..?అనిసిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు, మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి బిక్షం అన్నారు. బుధవారం స్థానిక తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద విద్రోహ దినంగా పాటిస్తూ సాయుధ పోరాటంలో అమరులైన అమరవీరులకు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం నెత్తురు చిందిన చరిత్ర మహత్తర తెలంగాణ సాయుధ పోరాటమనిదని,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఫలితంగా తెలంగాణలో 3 వేల గ్రామాలు విముక్తిని పొందాయని,10 లక్షల ఎకరాల భూములను నిరుపేద ప్రజలు దున్నుకున్నారని తెలిపారు.పోరాటంలో వేలాది మంది ఉద్యమకారులను మరతపాకులతో కాల్చి వేసిందన్నారు.తెలంగాణ మట్టి మొత్తం నెత్తుటి ముద్దయ్యిందని అన్నారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఫాసిస్టు పాలకు తెలదేవిరిందని,బీజేపీ,ఆర్ఎస్ఎస్ ఈ పోరాటాన్ని హిందూ-ముస్లింల మధ్య జరిగిన మత యుద్ధంగా చరిత్రను తప్పుగా చూపిస్తోందని, మతోన్మాద శక్తులు చేసే ఈ దుష్ప్రచారాన్ని నేటి తెలంగాణ ప్రజలు, కార్మికులు, కర్షకులు, మహిళలు, విద్యార్థులు, యువజనులు, ప్రజాస్వామికవాదులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు తుడు వీరభద్రం,ఇఫ్ట్ జిల్లా ఉపాధ్యక్షుడు ఏపూరి వీరభద్రం,ఏఐకేఎమ్ఎస్ జిల్లా నాయకులు రామచంద్రుల మురళి,పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు బొల్లం సోమక్క, పార్టీ నాయకులు నేతాని రాకేష్, వీరబోయిన ఐలయ్య, జెర్రిపోతుల బుచ్చయ్య, కొదుమూరి నాగేశ్వరరావు, కునూరి యుగంధర్, కోయిల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం వెలుతూ ఆటో పల్టీ..

**ఆటో ప్రమాదం లో గాయపడిన వారిని పరామర్శించిన ,**
**మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ**





**మహబూబాబాద్ భ్యూరో/ సెప్టెంబర్17(జర్నలిస్ట్ వార్త):** యూరియా కష్టాలు రైతుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురిమెళ్ళ, గ్రామ పంచాయతీ పరిధిలోని , సాగు రైతులు యూరియా కోసం అర్ధరాత్రి ఆటో ప్రయాణం చేస్తూ, ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన వారిని మహబూబాబాద్ ఆసుపత్రి లోచికిత్స పొందుతున్న బోడ కిషన్, మాలోత్ మంగమ్మ, గలిగిసారమ్మ, బోడ లక్ష్మి, వజ్జ సూరమ్మ, మాలోత్ లక్ష్మి, మాలోత్ వస్య ను పరామర్శించి, వైద్యులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని, డాక్టర్లకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.వారి కుటుంబాలను ఓదార్చి ధైర్యం నింపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ బయ్యారం అధ్యక్షుడు తాత గణేష్, ఇతర ముఖ్య నాయకులు, మురళి నాయక్ ,సత్యనారాయణ,శ్రీను నాయక్,గురిమెళ్ల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 8వ జాతీయ పోషణ మాసం



**సత్తుపల్లి/సెప్టెంబర్17(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి పట్టణం – సత్తుపల్లి ప్రభుత్వ హాస్పిటల్ లో సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో 8వ జాతీయ పోషణ మాసం, ప్రధాన మంత్రి మాతృ వందన పథకం పంపిణి కార్యక్రమం లో పాల్గొని ఎంఎల్ఏ రాగమయి దయానంద్,డాక్టర్ మట్టా దయానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్ డెంట్ %డ% ఆసుపత్రి డాక్టర్స్, సిబ్బంది,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ తోట సుజలా రాణి, మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా కొత్తపల్లి శివ, ఎన్టీఆర్ కాలనీ కాంగ్రెస్ నాయకులు, సత్తుపల్లి పట్టణ,మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# విమోచన దినోత్సవం సందర్భంగా
# జెండా ఆవిష్కరణ చేసిన భాజపా నేతలు..



**సత్తుపల్లి/సెప్టెంబర్17(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్తుపల్లి మండలం రూరల్ రేజర్ల గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షులు శాలి శివ కృష్ణ ఆధ్వర్యంలో బుధవారం జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హాజరైన నాయకులు మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలు నిజాం శాసనాన్ని తొలగించి భారతదేశంలో కలిసిన చారిత్రక రోజును ఈ రోజు గుర్తు చేసుకుంటున్నాం. ఇది తెలంగాణ గౌరవం, ఆత్మగౌరవానికి ప్రతీక. ఈ రోజు వల్లే మనకు ప్రజాస్వామ్య హక్కులు, స్వేచ్ఛ లభించాయని తెలిపారు. ఈ విమోచన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమర వీరులను స్మరించుకుంటూ, వారి త్యాగాలను స్మరించుకోవడం ప్రతి తెలంగాణ వాసి కర్తవ్యంగా భావించాలి" అని అన్నారు.అనంతరం వచ్చిన వారి అందరికి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమానికి స్టేట్ కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు హాజరైనారు.జిల్లా కౌన్సిల్ సభ్యులు షేక్ రహంతుల్లా, మండల ఉపాధ్యక్షులు శాలి కృష్ణ స్వామి, సీనియర్ నాయకులు సత్యనారాయణరెడ్డి,సంజీవరెడ్డి,వసంతరావు,గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మారుమనసు పొందిన వారికి మాత్రమే దేవుని సేవ చేసే అధికారం

**- వైరా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు స్టీవెన్ ప్రేమ్ సన్**



**వైరా/సెప్టెంబర్17(జర్నలిస్ట్ వార్త):** చెడుతనం మాని మారుమనసు పొందిన వారికి మాత్రమే దేవుని సేవ చేసే అధికారం కలదని వైరా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బి.స్టీవెన్ ప్రేమ్ సన్ అన్నారు.బుధవారం స్థానిక షారోను ప్రార్థనా మందిరంలో జరిగిన వైరా పాస్టర్స్ ఫెలోషిప్ సదస్సులో వచ్చిన దైవసేవకులను ఉద్దేశించి వారు భోదించిన మాటలు విన్న వారికి ధైర్యం కలిగించాయన్నారు. పరిశుద్ధ బైబిల్ గ్రంథంలో అపోస్తుల కార్యములు 8:19 ప్రకారం పరిశుద్ధాత్మను ద్రవ్యంతో కొనలేమని, ద్రవ్యమిచ్చి దేవుని వరమను సంపాదించలేమని అలాంటి వాని హృదయం దేవుని ఎదుట సరైనదిగా ఉండదని తెలిపారు. అనంతరం సీనియర్ దైవజనులు కోర్నెలి,మోదుగు సుధాకర్ దైవసేవకులకు శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వైరా పాస్టర్స్ ఫెలోషిప్ వైస్ ప్రెసిడెంట్ మోదుగు వినోద్ కుమార్, సెక్రటరీ సురేష్,జాయింట్ సెక్రెటరీ యెషయా ఫెలోషిప్ సేవకులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



**బయ్యారం/సెప్టెంబర్17 (జర్నలిస్ట్ వార్త):** మండలంలోని అన్ని ప్రభుత్వ , కార్యాలయాలలో సెప్టెంబర్ 17 పురస్కరించుకొని నైజాం పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడి 1950 సెప్టెంబర్ 17న తెలంగాణ లో ప్రభుత్వ ప్రజా పాలన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన వేడుకలు నిర్వహించాలని ఆదేశించడంతో బుధవారం మండల తాహశీల్దార్ కార్యాలయంలో తాహశీల్దార్ నాగరాజు,ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జ్ ఎంపీడీవో దైవాదీనం,గ్రామ పంచాయతీ కార్యాలయం బయ్యారం, జగ్గు తండాలలో పంచాయతీ కార్యదర్శులు,జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ గీతంతో పాటు తెలంగాణ జాతీయ గీతం ఆలపించి ఘనంగా వేడుకలు నిర్వహించారు.

## జాతీయ జెండాను ఎగరవేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తల్లాడ/సెప్టెంబర్17(జర్నలిస్ట్ వార్త):**



తల్లాడ పట్టణంలోని రింగ్ రోడ్డు సెంటర్ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్టేటి జనార్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోదమ్మలపాటిప్రకాష్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. తెలంగాణ ప్రజా పాలన లో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో రాయల రాము, భాస్కర్ రావు భూక్య అంజి, వెంకటేశ్వర్లు , రమేష్ ,జోసెఫ్ శ్రీనివాసరావు, జమాల్, రసింహారావు,తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణలో నేర్చుకొన్నవి పిల్లల భాష, నైపుణ్య అభివృద్ధికి తోడ్పడే విధంగా నేర్పించాలి

### సీడీపీఓ మధురిమ




**నర్సంపేట/సెప్టెంబర్17(జర్నలిస్ట్ వార్త):** పోషణ్ భీ పడాయి భీ మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో నేర్చుకొన్నవి పిల్లల భాష, నైపుణ్య అభివృద్ధికి తోడ్పడే విధంగా నేర్పించాలని సీడీపీఓ మధురిమ అన్నారు. కేంద్ర ప్రభుత్వ పోషణ అభియాన్ కార్యక్రమం బుధవారం తో ముగ్గుసిందని తెలిపారు. ఈ సందర్భంగా ముగింపు సమావేశంలో సీడీపీఓ మధురిమ మాట్లాడుతూ ఐసిడిఎస్ పోషకాహారం అందిస్తూ అవగాహన కార్యక్రమాలు చేస్తూ 6 సేవలలో ఒకటేన పూర్వ ప్రాథమిక విద్యను పటిష్టం చేయడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, ఈ మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న ప్రతి విషయాన్ని పిల్లల భాష, నైపుణ్య అభివృద్ధికి తోడ్పడే విధంగా నేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట సెక్టార్ సూపర్వైజర్ రమ, మాధవి,వాసంతి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ శ్రీలత, నర్సంపేట ఖానాపూర్ మండలాల అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేత




**రాయపర్తి/సెప్టెంబర్ 17(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని పెరి కెడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో వరంగల్ ఉర్సుగుట్ట ప్రాంతానికి చెందిన దాత మురళీకృష్ణ సుమారు 5వేల రూపాయల విలువచేసే స్పోర్ట్స్ డ్రెస్సులను బుధవారం పాఠశాల విద్యార్థులకు అందజేశారు.విద్యలో రాణిస్తూ క్రీడల్లో ప్రతిభ కనబరచాలని దాత మురళీకృష్ణ విద్యార్థులను కోరారు. విద్యార్థుల క్రీడలకు ఎంతగానో ఉపయోగపడే స్పోర్ట్స్ దుస్తులను అందజేసిన దాతకు పాఠశాల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు దాతల సహకారం అవసరమని వారి అభ్యున్నతికి తోడ్పడాలని ఉపాధ్యాయులు కోరారు.

## మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి

### - రాణా ప్రతాప్ రెడ్డి




**నర్సంపేట/సెప్టెంబర్17(జర్నలిస్ట్ వార్త):** మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలిబి జె పి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా,గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం వియోచన దిన సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పోరాటం,సర్దార్ వల్లభాయ్ పటేల్ ధీరత్వ ఫలితమే అన్నారు.ఈనాడు తెలంగాణ ప్రాంతం,నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ ప్రజలను విముక్తులను చేసిన ఎందరో మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఆ మహనీయులకు ఘన నివాళులు అర్పించారుఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహా రాములు,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు,జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రాంచందర్,గంగిడి మహేందర్ రెడ్డి,దుంకదువ్వ రంజిత్,నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్,చెన్నారావుపేట మండల అధ్యక్షులు దామరప్పుల శేఖర్,సీనియర్ నాయకులు కునమల్లా పృథ్వి,జిల్లా నాయకులు అచ్చ దయాకర్,జూలూరి మనీష్,కొంకిస విఘ్నేష్,మండలాల ప్రధాన కార్యదర్శులు,మండల కమిటీ సభ్యులు,ముఖ్య నాయకులు,సీనియర్ నాయకులు,వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**రాయపర్తి/సెప్టెంబర్ 17(జర్నలిస్ట్ వార్త)** మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలను బుధవారం అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కిషన్,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ రాజేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కుచన ప్రకాశ్,ఆర్ఐ చంద్రమోహన్, ఏపీఓ కుమార్,ఏఆర్ ఐ సంధ్యారాణి,సర్వేయర్ వీరాస్వామి,మురళి, శ్రావణ్,తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం..

### -వైద్య, విద్యా రంగాలకు పెద్దపీట

### -మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణకు మెరుగైన సేవలు అందించాలి -మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**ఖమ్మంబ్యూరో/సెప్టెంబర్17(జర్నలిస్ట్ వార్త):** ఆరోగ్యకరమైన కుటుంబాలు, సాధికారత సమాజాల నిర్మాణం ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్వస్థ నారీ.. సశక్తి పరివార్ కార్యక్రమ అమలుకు పైలెట్ మండలంగా తిరుమలాయపాలెం మండలంలో బుధవారం కార్యక్రమాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ లతో కలిసి తిరుమలాయపాలెం ఏరియా ఆసుపత్రి వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. ఈ రెండు రంగాలకు పుష్కలంగా నిధులు వెచ్చించి, పేదవారిప్రభుత్వం ఆడబిడ్డలకు అన్ని విధాలుగా అండదండలు అందిస్తుందన్నారు. ప్రధానమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ఆడబిడ్డలకు ఎటువంటి ఇబ్బంది, బాధలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. వైద్యాధికారులు, సిబ్బంది దేవుళ్ళతో సమానమని, భగవంతుని రూపమని, రోగులకు అందుబాటులో ఉంటూ, మెరుగైన సేవలు అందించాలన్నారు. పేదవారికి, ధనికులతోపాటు మెరుగైన వైద్య సేవలు అందాలన్నారు. తిరుమలాయపాలెం ఏరియా ఆసుఅత్రి 30 పడకల నుండి 50 పడకల కు అప్ గ్రేడ్ అయిందన్నారు. ఆసుపత్రిలో క్రొత్త స్కానింగ్, ఎక్స్-రే మిషన్లు, డెంటల్ చెయిర్ నెలాఖరుకు ఏర్పాటుచేయనున్నట్లు మంత్రి తెలిపారు.మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణకు చేపట్టిన ఈ కార్యక్రమం 15 రోజుల కార్యక్రమంలా కాకుండా చిత్తశుద్ధి తో చేపట్టాలని మంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, స్వస్థ నారీ - సశక్తి పరివార్ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు చేపడతారని అన్నారు. ఆశాలకి లక్ష్యాలను ఇచ్చి, ప్రతి ఒక్క మహిళ, పిల్లలు పరీక్షలు చేయించుకొనేలా చైతన్యం తేవాలన్నారు. వ్యాధులు రాకుండా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. జీవనశైలి వ్యాధులు పూర్తిగా ముదిరేదాక తెలియదని, సమస్యలు ఉన్నా లేకున్నా పరీక్షల ద్వారా తెలుస్తుందని అన్నారు. స్పెషలిస్ట్ డాక్టర్లతో క్యాంపులు నిర్వహిస్తారని, ఉచిత పరీక్షలు, చికిత్స తో పాటు ఫాలో అప్ చేస్తారని, ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, బుధవారం నుండి ప్రారంభం అయ్యే స్వస్థ నారీ - సశక్తి పరివార్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి పోషణమాసం 2025 కు సంబంధించి రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. మంత్రి, మండలానికి చెందిన 21 మంది కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అంతకుముందు మంత్రి, ఏరియా ఆసుపత్రి తనిఖీ చేశారు. ఫార్మసీ, ఏఎన్సి ఓపి, మెడికల్ ఓపి, క్యాజువాలిటి విభాగాలను సందర్శించి, రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగులతో మంత్రి ఆసుపత్రి లో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి భవనంలో లీకేజుల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలన్నారు. ఆసుపత్రిలో కావాల్సిన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అన్ని సదుపాయాల కల్పన చేయనున్నట్లు, మెరుగైన సేవలతో ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకం కల్గించాలన్నారు.మంత్రి పర్యటన లో 1 కోటి 50 లక్షలతో చేపట్టనున్న తిరుమలాయపాలెం- ముల్కలపల్లి హై లెవల్ బ్రిడ్జి అప్రోచ్ మరమ్మత్తు పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, డిప్యూటీ డిఎం%డ%హెచ్ఓ డా. చందు నాయక్, వైద్యాధికారులు డా. కృపా ఉషశ్రీ, డా. శ్రీనివాసరావు, డా. వైదేహి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## భాజపా ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు,

### మోడీ జన్మదినోత్సవ సందర్భంగా మెగా రక్తదాన శిబిరం






**సత్తుపల్లి/సెప్టెంబర్17(జర్నలిస్ట్ వార్త):** భారతీయ జనతాపార్టీ సత్తుపల్లి నియోజకవర్గ కార్యాలయం నందు ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వరరావు జాతీయ జెండా ఎగరవేశారు అనంతరంప్రధాని నరేంద్ర మోడీ 75 వ పుట్టిన రోజు సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో బీజేపీ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ రమేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారంఅనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, దానిలో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు, ఈ రక్తదాన శిబిరంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు కళాశాలల యువకులు విరివిగా పాల్గొన్నారన్నారు. మోడీ 75 వ పుట్టిన రోజు కాబట్టి 75 యూనిట్ల రక్తాన్ని దాతల నుంచి స్వీకరించినట్లు తెలిపారు. స్వీకరించిన రక్తాన్ని తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు అందించటం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తం దానం చేసిన భారతీయ జనతాపార్టీ నాయకులకు, కార్యకర్తలకు, యువకులకు, కళాశాల విద్యార్థులకు, సహకరించిన కళాశాల యాజమాన్యాలకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ణి వీరంరాజు, జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదనరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నగడ్డల నరేష్, మాజీ కౌన్సిల్ సభ్యులు మట్టా ప్రసాద్, మండల అధ్యక్షులు శాలి శివ కృష్ణ, బాణోత్ విజయ్, బొర్రా నరసింహారావు, గొర్ల ప్రభాకర్ రెడ్డి, పర్సా రాంబాబు,పాలకొల్లు శ్రీనివాస్, ఆపతి రామారావు, దొడ్డపనేని కృష్ణయ్య, భీమిరెడ్డి బాలకృష్ణా రెడ్డి, రెహ్మాతుల్లా, మందా శివ,వసంతరావు, చంద్రమోహన్ రెడ్డి, అప్పారావు, మాదిరాజు శ్రీనివాస్, కిరణ్, కృష్ణారావు, సుధాకర్, మంగేశ్వరరావు, మహేష్, మేరుగు శేషగిరి, ఈడా గణేష్, శివ, శేఖర్, అశోక్, కార్తిక్ యాదవ్, దుర్గా, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 49వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### మాంకాల యాదగిరి, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్



**పర్వతగిరి/సెప్టెంబర్ 17(జర్నలిస్ట్ వార్త)** :తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 49వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మాంకాల యాదగిరిఅన్నారు. బుధవారంతెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువ సంఘం (1033/77) యొక్క కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం పర్వతగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల అద్యక్షులు వలందాస్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మాంకాల యాదగిరి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం యొక్క 49వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా ( వరంగల్, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్) పరిధిలో ఈనెల 21వ తేదీన హనుమకొండ లో జరిగే ఆవిర్భావ దినోత్సవానికి ఆయా జిల్లాలోని గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర శాఖ ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని, ఆయా శాఖలో అనేక ఉత్తమ సేవలు అందించిన సభ్యులకు సన్మానం, ప్రతిభ పురస్కారాలు ఉంటాయి, కావున ఆయా జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు తగిన సమాచారం అందించాలని, అన్ని గ్రామ శాఖల ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు, మండల శాఖల,జిల్లా శాఖల ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు, నీలిరంగు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం 1033/77 రిజిస్ట్రేషన్ నెంబర్ గల జెండా ఆవిష్కరణ చేసుకొని, హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే కార్యక్రమంలో పాల్గొనాలన్నారు, ఇంకా ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొట్ల కనకరాజు,బోట్ల భాస్కర్,గొలి బాబు, జిల్లా మధు, బోట్ల చేరాలు ,బోట్ల కొమురయ్య, బర్ల ఎల్లయ్య, చిన్నాపెల్లి యాకయ్య,మాలతు మంచ్యా, చిరుకొండ రాములు,గొలి బాబు లు పాల్గొన్నారు

## ప్రపంచం గర్వించ దగ్గ నాయకుడు నరేంద్ర మోడీ



**రాయపర్తి/సెప్టెంబర్ 17(జర్నలిస్ట్ వార్త):** ప్రపంచం గర్వించ దగ్గ నాయకుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రాంమోహన్ రెడ్డి,వర్ధన్నపేట మాజి ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు,బీజేపీ రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బీజేపీ మండల అద్యక్షుడు నూనే అనిల్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరం లో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నాయకుడు నరేంద్ర మోడీ అని అన్నారు.ప్రపంచ దేశాలే కాకుండా చంద్ర మండలం వెళ్లి అక్కడ విశ్వ కేంద్రాన్ని స్థాపించడని అన్నారు.దేశం కోసం కుటుంబాన్ని సైతం త్యాగం చేశాడని అన్నారు.భారత దేశాన్ని ప్రపంచం లోనే అగ్ర రాజ్యంగా మార్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు.నరేంద్ర మోడీ జీవితం అందరికీ ఆదర్శం అని అన్నారు.నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని అన్నారు.మోడీ నాయకత్వం దేశానికి శ్రీ రామ రక్ష అని అన్నారు.మోడీ జన్మదినం సెప్టెంబర్ 17 నుండి గాంధీ జయంతి అక్టోబర్ 2 వరకు సేవా పక్షోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో బీజేపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్,జిల్లా కౌన్సిల్ నెంబర్ వడ్లకొండ రవి,బిజెపి జిల్లా నాయకులు గడ్డం నరేందర్,కనిగంటి కృష్ణారెడ్డి,శ్రీరాముల మురళి మనోహర్,యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రావణ్,యువ మోర్చా ప్రధాన కార్యదర్శి రాపాక ప్రశాంత్,మండల ప్రధాన కార్యదర్శులు నిమ్మల అనిల్,మందపురి రాజు,మండల మాజీ ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్, జిల్లా అధికార ప్రతినిధి యువ మోర్చా పెండ్యాల గణేష్,మండల ఉపాధ్యక్షులు గోరంట్ల ప్రభాకర్, మునావత్ భద్రు చిర నాగరాజు,మండల కార్యదర్శి చిర్ర శరత్, కొంగ అశోక్, వాసం ప్రశాంత్,సోడియ సురేష్,నేతావత్ నరేష్,యువ మోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్,జక్కుల సందీప్ యాదవ్,రసాల రాకేష్, ముత్యాల అనిల్, భాషబోయిన దామోదర్, రాకేష్,సిద్దు, అజయ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో క్షుద్ర పూజల కలకలం






**రాయపర్తి/సెప్టెంబర్ 17(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ పాఠశాలలో క్షుద్ర పూజలు కలకలం సృష్టించాయి. మండలంలోని మైలారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గుర్తుతెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి పాఠశాల తరగతి గది ముందు పసుపు, కుంకుమ, నిమ్మకాయలతో పూజలు నిర్వహించారు. బుధవారం పాఠశాలకు వచ్చిన విద్యార్థులు అక్కడి సన్నివేశాని చూసి ఒక్కసారిగా తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఉపాధ్యాయుల ఫిర్యాదుతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. క్షుద్ర పూజలు ఎవరు చేశారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. క్షుద్ర పూజలు చేశారని పాఠశాల వర్గాలు చెబుతుంటే మరికొందరు ఇది ఆకతాయిల పని అంటూ చెప్పుకొస్తున్నారు. విద్యాబుద్ధులు నేర్పే పాఠశాలలో ఇలాంటి వికృత పనులకు ఓడిగట్టిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పోలీసులను కోరారు.

## రైతులు మేలైన పత్తి విత్తనాలను ఎంచుకోవాలి

### -రివిజనల్ మేనేజర్ ఉపేందర్




**వర్ధన్నపేట/సెప్టెంబర్17(జర్నలిస్ట్ వార్త):** రైతులు మేలైన పత్తి విత్తనాలను ఎంచుకోవాలని రివిజనల్ మేనేజర్ ఉపేందర్ అన్నారు. బుధవారం వర్ధన్నపేట మండలం కోనాపురం గ్రామంలో ఆధ్యా సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ప్రదీప్ పత్తి రకమును వర్ధన్నపేట రైతు ఆకుల రామచంద్రు పొలంలో ప్రదీప్ పత్తి రకాన్ని రైతులకు చూపించడం జరిగింది ఈ సందర్భంగా ఆధ్యా సీడ్స్ కంపెనీ రివిజినల్ మేనేజర్ ఉపేందర్ మాట్లాడుతూ ఆధ్యా సీడ్స్ వారి ప్రదీప్ పత్తి కాయలు పెద్ద సైజు దగ్గర దగ్గర కాపు చెట్టుకు 72 నుండి 85 కాయలు పత్తి కాయకు 5 పచ్చికలుంటాయి పత్తి తీయడం ఈజీగా ఉంటుందన్నారు. ఈ వాతావరణం లో కూడా బెట్టను తట్టుకొని ఇన్నికాయలు కాయడం వల్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. రైతులు మేలైన పత్తి విత్తనాలను ఎంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో వరంగల్ ఏరియా సేల్స్ మేనేజరు బలవంతుల రాజు జనగం సేల్స్ ఆఫీసర్ నాగరాజు పరకాల జూనియర్ సేల్ ఆఫీసర్ రాహుల్, వివిధ గ్రామాల నుండి 214మంది రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం





**హుజురాబాద్/సెప్టెంబర్17(జర్నలిస్ట్ వార్త):** హుజురాబాద్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారంగా ప్రజాపాలన దినోత్సవం వేడుకలు నిర్వహించాలి అనే ఆదేశాలమేరకు బుధవారం ఉదయం రోజున కళాశాల ప్రిన్సిపాల్ వి.ఆంజనేయరావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గడిచిన రోజుల్లో మన తెలంగాణా వివిధ రకాల రాజకీయ ఒత్తిడులకు,రజాకార్లకు బానిసలుగా బతికి చివరికి స్వేచ్ఛా తెలంగాణా ను సాధించుకున్నాంమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ప్రసాద్,సుగుణ, జీ.తులసీదాసు,విజేందర్ రెడ్డి,మురళీమోహన్,సుహాసిని, రజనీ,శైలజ,వనమాల,కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లాడ ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ దాడులు

### భూభారతి రిజిస్ట్రేషన్ కై రూ .10,000 లంచం డిమాండ్..




**తల్లాడ/సెప్టెంబర్ 17( జర్నలిస్ట్ వార్త):** ఏసీబీ ఏసీపీ వై రమేష్ నేతృత్వంలో తల్లాడ ఎమ్మార్వో కార్యాలయంలో బుధవారం ఏసీబీ దాడులు నిర్వహించారు భూభారతి రిజిస్ట్రేషన్ కోసం ఓ రైతు వద్ద నుంచి15. కుంటల రిజిస్ట్రేషన్ కొరకు రూ .10,000 లంచం తీసుకుంటుండగా తాసిల్దార్ వంకాయలపాటి సురేష్ కుమార్,ఆర్ ఐ మాలోతు భాస్కర్ నాయక్,ధరణి ఆపరేటర్ బానోతు శివాజీ రాథోడ్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. ఈ సందర్భంగా ఏసీబీ ఏసీబీ వై. రమేష్ ప్రభుత్వ పరమైన ఎటువంటి పనైనా ఎవరని ఆశ్రయించకుండా ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వకుండా నిర్భయంగా ఉపయోగించుకోవచ్చని ఈ విషయంలో ఏ ఒక్కరూ భయపడనవసరం లేదని ప్రతి ఒక్కరూ పని మీ హక్కుగా భావించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచించారు

# మోడీ బర్త్డే సంబరాలు.. ధర్మసాగర్‌లో ఘన వేడుకలు

**హనుమకొండ బ్యూరో/ సెప్టెంబర్17(జర్నలిస్ట్ వార్త):** ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో బుధవారం ఘనంగా జరిగాయి. మండల అధ్యక్షుడు బైరపాక కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ నిర్వహించారు. అనంతరం స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రధాని ఆరోగ్యంగా, దీర్ఘాయుష్షుతో ప్రజాసేవ చేస్తూ ఉండాలని ప్రార్థించారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించి 25 యూనిట్ల రక్తాన్ని సేకరించి థలసీమియా బాధిత చిన్నారులకు అందజేశారు. అనంతరం ధర్మసాగర్ బస్ స్టాండ్‌లో అమరవీరుల స్తూపం వద్ద కేక్ కట్ చేసి, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి డా. గుండెబోయిన విజయరామారావు మాట్లాడుతూ ప్రధాని మోడీ దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తూ, ప్రపంచంలో భారత్‌ను



అగ్రగామిగా నిలబెట్టడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఆయురారోగ్యాలతో చిరకాలం ప్రజాసేవ చేస్తూ ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. వేడుకల్లో బీజేపీ సీనియర్ నాయకులు నాగవెళ్ళి యుగంధర్, నిమ్మ సుదర్శన్ రెడ్డి, గంకిడి శ్రీనివాస్ రెడ్డి, గురజాల వీరన్న, దుస్స రాములు, గాజుల సంపత్, గంకిడి వెంకట్ రెడ్డి, పూల శ్రీనివాస్, సందీప్, చల్లా రమణాకర్ రెడ్డి,




శ్రీరాముల విజయ్, దాసరి సదానందం తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల ప్రధాన కార్యదర్శులు బచ్చు శివ ప్రసాద్ రెడ్డి, సాయం సందీప్, మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాజేందర్, ఒబిసి మోర్చా మండల అధ్యక్షుడు అనిరుధ్ కౌండిన్య, బిజేవైయం మండల అధ్యక్షుడు గాజా శ్యాం సుందర్, బైరపాక సురేష్‌తో పాటు గ్రామాలనుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# వీలీనమవటం ఒక మహత్తర చారిత్రక ఘట్టం




**మధిర/సెప్టెంబర్17 (జర్నలిస్ట్ వార్త):** మధిర మున్సిపల్ టౌన్ టీడీపీ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం జాతీయ పతాకం ఎగుర వేశారు. రామనాథం మాట్లాడుతూ హైదరాబాద్ నిజాం సంస్థానం 1948 సెప్టెంబర్ 17 న విముక్తి చెంది ఇండియన్ యూనియన్ లో (భారతదేశంలో ) వీలీనమవటం ఒక మహత్తర చారిత్రక ఘట్టం అని అన్నారు నిజాం ప్రభుత్వ నిరంకుశ రాక్షస పాలన, ఖాసీం రాజ్వీరజాకార్ల అకృత్యాలు దేశముఖుల, దొరల, జమీందార్ల, జాగీర్దార్ల పీడనకు వ్యతిరేకంగా పీడిత ప్రజలు, రైతాంగం తిరగబడి

అప్పటి హైదరాబాద్ స్టేట్ లోని ఆంధ్రమహాసభ, భారత క మ్యూనిస్ట్ పార్టీలతో కలిసి,కాంగ్రెస్ పార్టీ, తెలుగు భాషాభి మానులు, మేధావులు, ఆర్య సమాజంవారు నేత్రుత్వంలో సాయుధ రైతాంగ పోరాటం చేశారు ఈ పరిణామం లో నాలుగు వేలమంది అమరులు అయ్యారు పది వేల మంది జైళ్ల పాలయ్యారు ఏబయ్ వేలమంది మహిళలు అకృత్యాలకు గురి అయ్యారు రజాకార్లు గ్రామాలు తగులబెట్టారు అయినా సాయుధ రైతులు పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారు మూడు వేల గ్రామాల్లో సొంత పాలన గావించారు. ఇండియన్ యూనియన్ పోలీసులరాకతో నిజాం ప్రభువు తోక ముడిచి భారత సైన్యం ముందు హెూం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ముందు సెప్టెంబర్ 17,1948 న లొంగి పోయి నిజాం సంస్థనాన్ని భారత దేశంలో కలిపారు. భారత ప్రభుత్వం 12/03/2024 న ప్రతి సంవ త్సరం సెప్టెంబర్ 17 న హైదరాబాద్ విముక్తి దినం జరుపటానికి నిర్ణయం తీసుకొని గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. 77సంవత్స రాల క్రితం భారత దేశంలో కలిసిన తేదీన వివిధ పేర్లతో పలు పార్టీలు ఉత్సవాలకు తెరపడినది అని రామనాథం సమావేశంలో మాట్లాడుతూ అన్నారు అమర వీరులకు జోహార్లు అర్పించారు. టీడీపీకి పూర్వ వైభవం తెలంగాణాలో తీసుక రావటానికి కృషి చేయాలన్నారు



తెలంగాణా రాష్ట్ర టీడీపీ పగ్గాలు జాతీయ తెలుగుదేశం పార్టీ పోలిట్బ్యూరో సభ్యులు శ్రీ నందమూరి బాలకృష్ణ గారికి అప్ప చెప్పాలని సమావేశంలో పాల్గొన్న నాయకుల అభిప్రాయ పడ్డారు జై హింద్ జై టీడీపీజై తెలంగాణ అమర వీరులకు జోహార్లు అని నాయకులు నినాదా లిచ్చారు

# ప్రభుత్వ పథకాలను ప్రతి పౌరుడికి చేరేలా కృషి చేస్తా

## వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

**వర్ధన్నపేట/సెప్టెంబర్17(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ పథకాలను ప్రతి పౌరుడికి చేరేలా కృషి చేస్తా నని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. బుధవారం

వర్ధన్నపేట క్యాంప్ కార్యాలయంలో వియోచన దినోత్సవంగా సందర్భంగా జాతీయ జెండాను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆవిష్కరించారు. అంతకు మునుపు మహిళలు కోలాటాల, నృత్యాల నడుమ ఎమ్మెల్యే నాగరాజు ని ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలం. రాచరికపు పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైన తెలంగాణ సెప్టెంబర్ 17 శుభదినం రోజున జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ప్రజలందరికి ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాస్వామ్యంలో ప్రజలు కేంద్రబిందువు అని గుర్తుచేయాలన్నారు. ప్రభుత్వ నిర్ణయాలు, పథకాలు ప్రజల కోసం, ప్రజలతో కలిసి ఉండాలని చెప్పాలని. ప్రజలకు అందించే సేవల్లో అవినీతి రహితమైన పాలనను కొనసాగించే కట్టుబాటు. ప్రతి రూపాయి ప్రజలకు చేరేలా కృషి చేస్తున్నామని నమ్మకం కలిగించాలన్నారు..

ప్రజా ప్రతినిధి, అధికారి అనే తేడా లేకుండా అందరూ ప్రజల సేవకులమేనని చెప్పాలి. ప్రతి పేదవానికి, సాధారణ మనిషికి ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేయడం నా కర్తవ్యం అని స్పష్టం చేయాలన్నారు. డిజిటల్ గవర్నెన్స్, ఆన్‌లైన్ సర్వీసులు ద్వారా సమయానికి సేవలు అందించడం. యువత, మహిళలు, రైతులు, వృద్ధులు అందరికీ సులభమైన సేవలు అందించేందుకు కొత్త పద్ధతులు ప్రవేశపెట్టడం అన్నారు. ప్రజల సమస్యలు వినడం, వాటిని పరిష్కరించడం తన బాధ్యత అని చెప్పాలి. ప్రజలే పాలకులు %–% మేము ప్రతినిధులు” అన్న భావనను



ప్రోత్సహించాలి. వర్ధన్నపేట నియోజకవర్గం అభివృద్ధి కోసం చేపడుతున్న పనులు. ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి అందే విధంగా సంక్షేమ పథకాలు విస్తరించాలనేది నా యొక్క గొప్పసంకల్పం అన్నారు. ప్రజా పాలన అంటే ప్రజలతో కలిసి, ప్రజల కోసం నడిచే పాలన. నేను ప్రజా ప్రతినిధిని మాత్రమే కాదు, మీ సేవకుడిని. మీ సమస్యలు %–% నా సమస్యలు. మీ అభివృద్ధే %–% నా ధ్యేయం మన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసి చైర్మన్ నరకుడు వెంకటయ్య, ఐనవోలు దేవస్థానం చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండలపార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, మండల యూత్ అధ్యక్షుడు భాను, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుల్లా యాకాంతం, వర్ధన్నపేట తహసీల్దార్ విజయ సాగర్,మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# తాటికాయలలో ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు






**ధర్మసాగర్/సెప్టెంబర్17(జర్నలిస్ట్ వార్త):** ధర్మసాగర్ మండలంలోని తాటికాయల గ్రామంలో బిజెపి గ్రామ శాఖా అధ్యక్షులు పెసరు వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేకు కోసి,పండ్లు పంపిణీ చేశారు.అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ దేశ ప్రగతి కోసం మోడీ చేస్తున్న కృషి విశేషమని, ఆయన జన్మదినాన్ని ప్రజా సేవా దినోత్సవంగా గుర్తించుకోవాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో కోట్లాది ప్రజలు లబ్ధి పొందుతున్నారని, గ్రామాల అభివృద్ధి కోసం బీజేపీ కృషి చేస్తోందని ఆయన తెలిపారు. యువతలో దేశభక్తి, సేవాభావం పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు ప్రేరణగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు.నాయకులు, కార్యకర్తలు ప్రధాని దీర్ఘాయుష్షు కోసం ఆకాంక్షిస్తూ, అభివృద్ధి మార్గంలో దేశం ముందుకు నడిపించాలని సంకల్పం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ననుబాల కుమార్ స్వామి, యూత్ అధ్యక్షులు దువ్వల అఖిల్, బూత్ అధ్యక్షులు కొండబోయిన మహేష్, పిట్టల హరీష్, చింతగింది వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు బొల్లెపాక వెంకటస్వామి, సల్ల శివకృష్ణ, వల్లాల అనిల్, ననుబాల సర్వేశ్వర్, దువ్వల బిక్షపతి, చొక్కం రాజు తదితరులు పాల్గొన్నారు.

# రెండు బైకులు ఢీ -ఒకరికి గాయాలు.





**వర్ధన్నపేట/సెప్టెంబర్ 17(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట మున్సిపల్ కేంద్రం లోని ఆల్ ఫోర్ స్కూల్, తిరుమలయపల్లి క్రాస్ వద్ద టీ వి ఎస్ ఎక్సెల్ పై వెళ్తున్న భూక్య పాప (48) అనే వ్యక్తిని క్రాస్ దాటుతుండగా టీ జి 03 1231గల బైక్ ఢీ కొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి స్థానికులు 108 లో ఎంజీఎం ఆసుపత్రి కి తరలించారు. యాక్సిడెంట్ జరిగిన సంఘటన స్థలానికి నిమిషాల వ్యవధిలోనే ఎస్సై రాజు చేరుకొని వివారాలను సేకరించారు.

# పంచాయతీ పోరుకు సిద్ధం.

**అనంతగిరి సెప్టెంబర్17(జర్నలిస్ట్ వార్త):**
గ్రామపంచాయతీ ఎన్నికలకు జిల్లా అధికారులు అంత సిద్ధం చేశారు స్థానిక స్థలాల ఎన్నికలకు సిద్ధమని ఇటీవల ఎన్నికల సంఘం కూడా ప్రభుత్వానికి తెలిపింది ప్రభుత్వం రిజర్వేషన్లు ఎన్నికల తేదీలను ప్రకటించడం ఒక్కటే మిగిలి ఉంది స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం గత రెండేళ్లుగా ఒక్కో పనిని చకచకా చేసుకుంటూ ముందుకు వెళ్తుంది ఈ క్రమంలో జిల్లా అధికారులు ఇటీవల పల్లె ఓటర్ల జాబితాను విడుదల చేశారు ప్రభుత్వం నుంచి స్పష్టత వస్తే ఎన్నికల నిర్వహణ కొరకు బ్యాలెట్ పెట్టెలు కరదీపికలు ముద్రణ సామాగ్రి ఇదివరకే సిద్ధమైంది బ్యాలెట్ పత్రాలను ముద్రించారు పోలింగ్ కేంద్రాల గుర్తింపు ప్రక్రియ పూర్తయింది. ఎన్నికల తేదీల కొరకు వేచి చూడాల్సి వస్తుంది.

# తెలంగాణ పోరాటానికి చరిత్రలో ప్రత్యేకస్థానం

## విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పవన్ కళ్యాణ్

అమరావతి **సెప్టెంబర్17(జర్నలిస్ట్ వార్త):**తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.. తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. భారత దేశం 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం పొందినా.. ఆ ఫలాలు పొందటానికి తెలంగాణ ప్రజలకు మరో 13 నెలలు సమయంపట్టిందని గుర్తుచేశారు.. నిజాం నిరంకుశ పాలనపై భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో సాగిన పోలీస్ యాక్షన్ మూలంగా తెలంగాణకు స్వేచ్ఛ దక్కి విమోచన కలిగిందని చెప్పుకొచ్చారు.. ఈ రోజు తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు పవన్ కల్యాణ్... ఇక, నిజాం ఏలుబడిలో రజాకార్లు ఊళ్ల మీదపడి సాగించిన అకృత్యాల వల్ల ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండాపోయింది.. దానికి వ్యతిరేకంగా.. రజాకార్లపై రైతాంగం చేసిన సాయుధ పోరాటానికి చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు పవన్ కల్యాణ్.. రజాకార్లు చెలరేగిన తీరు, వారికి నాయకత్వం వహించిన కాసీమ్ రజ్వీ.. ఢిల్లీ ఎర్రకోటపై అసఫ్ జాహీ పతాకాన్ని ఎగురవేస్తానని విర్రవీగిన విధానం... వల్లభాయ్ పటేల్ ఏ విధంగా కట్టడి చేసింది.. ఈ తరానికి తెలియచేయాల్సిన అవసరం ఉందన్నారు.. నిజాం పాలనపై రైతులు, సామాన్య ప్రజలు చేసిన పోరాటం తాలూకు స్ఫూర్తి నేటి తరంలోనూ ఉందన్నారు.. తెలంగాణ ప్రాంతం అభివృద్ధిలో మరింత ముందుకు వెళ్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను అని పేర్కొన్నారు జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్..

# 21 పిత్ర అమావాస్యరోజు సూర్య గ్రహణం

## భారత్‌లో కనిపించదని పండితుల వెల్లడి

యాదగిరిగుట్ట **సెప్టెంబర్17(జర్నలిస్ట్ వార్త):**
ఒక సంవత్సరంలో సూర్యగ్రహణం, చంద్ర గ్రహణం రావడం అనేది సహజం. అయితే ఇప్పటికే రెండు చందగ్రహణాలు ఏర్పడగా, ఒక సూర్యగ్రహణం ఏర్పడింది. అలాగే సెప్టెంబర్ 21న రెడో సూర్యగ్రహణం ఏర్పడనుంది. ఇక గ్రహణం ప్రతి దానిపై ప్రభావం చూపిస్తుంది. అందుకే ఈ సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలంటారు. అయితే ఈ నెల 21న ఏర్పడే సూర్య గ్రహణం 12 రాశుల పై తన ప్రభావం చూపుతుందని అంటున్నారు. జ్యోతిష్యశాస్త్రం ప్రకారం ఈ సంవత్సరం రెండవ, చివరి సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 ఆదివారం రోజున ఏర్పడనుంది. అయితే ఈ గ్రహణం భారతదేశంలో కనిపించదు. కాబట్టి దీని ప్రభావం మన దేశంపై ఉండదు. కానీ ఇది 12 రాశులను మాత్రం తప్పకుండా ప్రభావితం చేస్తుందని చెబుతున్నారు పండితులు. ముఖ్యంగా కొన్ని రాశుల వారికి సూర్యగ్రహం అదృష్టాన్ని తీసుకొస్తుందంట.జ్యోతిష్యశాస్త్రం ప్రకారం ఈ సంవత్సరం రెండవ, చివరి సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 ఆదివారం రోజున ఏర్పడనుంది. మహాలయ అమావాస్య, పిత్ర అమావాస్య రోజున రెండో సూర్య గ్రహణం ఏర్పడనుంది. ఇది రాత్రి 11గంటలకు ప్రారంభమైన, తెల్ల వారుజామున 3 : 24 గంటలకు ముగుస్తుంది. ఈ సూర్యగ్రహణం కన్యారాశిలో ఏర్పడగా, ఆ సమయంలో శని తిరోగమనంలో ఉంటాడు. దీని వలన మూడు రాశుల వారికి కోట్లలో సంపద రావడం ఖాయం అంటున్నారు పండితులు. సింహరాశి వారికి సూర్యగ్రహణం వలన అదృష్టం కలిసి వస్తుంది. వీరి సంపద రెట్టింపు అయ్యే ఛాన్స్ ఎక్కువగా ఉంది. ఊహించని స్థాయిలో డబ్బులు సంపాదిస్తారు. ఆర్థికంగా కలిసి రావడంతో వీరి ఆనందానికి అవధులు ఉండవు. ఏ పని చేసినా కలిసి వస్తుంది. ఈ రాశి వారికి ఈ సమయంలో పట్టిందల్లా బంగారమే కానున్నది. కుంభ రాశి వారికి చాలా అద్భుతంగా ఉండబోతుంది. ఆర్థికంగా, ఆరోగ్యపరంగా బాగుంటు-ంది. ఉద్యోగంలో ఉన్న వారికి పేరు ప్రఖ్యాతలు లభిస్తాయి. ఇంటా బయట సానుకూల ప్రభావం ఉంటుంది. ఆకస్మిక ధనలాభం కలుగుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగం వస్తుంది. చాలా ఆనందంగా గడుపుతారు. తుల రాశి వారికి సూర్యగ్రహణం ప్రభావంతో చాలా బాగుటుంది.

# బాల్య వివాహాలు మా దేవాలయంలో జరపబడవు

## శ్రీరామ్నగర్ శ్రీ కాశీ విశ్వేశ్వరయ్య స్వామి ఆలయం ప్రధాన పూజారి విశ్వనాథ్

**కర్నూలు సెప్టెంబర్17(జర్నలిస్ట్ వార్త):**
కోనేరు సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాలు నిర్మూలిద్దాం అనే అంశంపై శ్రీరామ్ నగర్ కాశీ విశ్వనాథ ఆలయం ప్రధాన పూజారి అయినటువంటి విశ్వనాథ్ శాస్త్రి మాట్లాడుతూ మా యొక్క దేవాలయంలో 18 సంవత్సరాలు లోపు బాలికలకు మరియు 21 సంవత్సరం లోపు బాలురకు వివాహం జరగవు మా ఆలయం నందు ఆ విధంగా జరిగినట్లయితే మేము చట్టరిత అర్హులము కాబట్టి ఇది చక్కటి నేరం అని మేము గ్రహించి వివాహం గడపబడదు అదేవిధంగా నా వీధిలో గాని మా ప్రాంతంలో గాని ఎవరైనా వివాహం చేస్తున్నట్లు మాకు సమాచారం వచ్చిన చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా DLSA టోల్ ఫ్రీ నెంబర్ 15100 నాకు కాల్ చేసి కంప్లైంట్ ఇవ్వగలరు అని కోనేరు సంస్థ ఏరియా కోఆర్డినేటర్ మునుస్వామి కోరుతున్నాడు ఈ కార్యక్రమంలో దేవాలయం ప్రధాన పూజారి అయినటువంటి విశ్వనాథ్ శాస్త్రి భక్తులు తదితరులు పాల్గొన్నారు




# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## ప్రభుత్వ ఆసుపత్రి సూపర్ డెంట్ నరసింహాస్వామి






**వర్ధన్నపేట/సెప్టెంబర్17(జర్నలిస్ట్ వార్త):**
సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలనిప్రభుత్వ ఆసుపత్రి సూపర్ డెంట్ నరసింహాస్వామి అన్నారు. బుధవారం వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రి లో సూపర్ డెంట్ నరసింహాస్వామి సూచనలు సలహాలు అందించారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పెషేంట్ లకు సూచించారు. వర్షాకాలంలో విష జ్వరాలు, అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కలుషిత నీరు, కలుషిత ఆహారం, అపరిశుభ్ర వాతావరణం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం వల్ల సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలుతాయన్నారు. పందులు, ఈగలు, దోమలు విషజ్వరాల వ్యాప్తికి ప్రధాన వాహకాలుగా ఉంటాయని, వాటికి దూరంగా ఉండాలన్నారు.ప్రయివేట్ సూపత్రికి వెళ్లి అబ్బులు వృధా చేసుకోవద్దని తెలిపారు. ఇరువై నాలుగు గంటలు ప్రభుత్వ హాస్పిటల్ లో వైద్యం అందించ డానికి డాక్టర్ స్, సిబంది అందుబాటులో ఉన్నారని, సీజనల్ వ్యాధులకు సంబందించిన మందులు అన్ని సంపూర్తిగా ఉన్నాయని తెలిపారు.సీజనల్ వ్యాధులు, ముఖ్యంగా వర్షాకాలంలో లేదా వాతావరణం మారినప్పుడు ప్రబలే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఇన్ఫెక్షన్లను నివారించడానికి పరిశుభ్రత పాటించడం, టీకాలు వేయించుకోవడం, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవడం, వ్యక్తిగత ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవడం వంటివి చేయాలన్నారు.







వ్యక్తిగత పరిశుభ్రత చేతులను తరచుగా సబ్బుతో కడుక్కోవాలి, ముఖ్యంగా తినడానికి ముందు తర్వాత శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.
టీకాలు ఫ్లూ వంటి సీజనల్ వ్యాధులను నివారించడానికి టీకాలు వేయించుకోవడం మంచిదన్నారు. పరిశుభ్రమైన వాతావరణం మీ చుట్టూ ఉన్న పరిసరాలను, ముఖ్యంగా వర్షాకాలంలో దోమల వ్యాప్తిని నివారించడానికి శుభ్రంగా ఉంచుకోవాలని సూచనలు అందించారు.



సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న సమయంలో అనవసరంగా బయట తిరగడం తగ్గించాలని తెలిపారు.ఆహారం, నీరు,స్వచ్ఛమైన నీటిని తాగాలి, కాలుష్యం లేని ఆహారాన్ని తీసుకోవాలని వివరించారు. ప్రభుత్వం హాస్పిటల్ ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# యూరియా సరఫరాలో ముందుచూపు లేని కేంద్రం

## దేశీయంగా ఉత్పత్తి లేక విదేశాలపై ఆధారపడ్డాం తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల

హైదరాబాద్, **సెప్టెంబర్17(జర్నలిస్ట్ వార్త):**
యూరియా సరఫరా విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సరైన ముందుచూపు లేదని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వం పై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో యూరియా ఉత్పత్తి తక్కువగా ఉందని, దానివల్ల యూరియా కోసం చైనా, జపాన్, జర్మనీ వంటి ఇతర దేశాలపై ఆధారపడాల్సి వస్తోందని ఆయన అన్నారు. దేశంలో కేవలం 30 శాతం మాత్రమే యూరియా ఉత్పత్తి అవుతుందని, మిగిలిన 70 శాతం ఇతర దేశాల నుంచి దిగుమతి అవుతుందని ఆయన వెల్లడించారు. ఈ ఏడాది రామగుండం, నాగార్జున వంటి ఎరువుల కర్మాగారాలు పనిచేయకపోవడంతో ఉత్పత్తి మరింత తగ్గిందని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రష్యా నుంచి రావలసిన యూరియా రాలేదని, యూరప్ నుండి రావాల్సిన యూరియా ఎర్ర సముద్రం ద్వారా రావాలి కానీ, యుద్ధం



కారణంగా ఎర్ర సముద్రం వద్ద నౌకలను నిలిపివేశారని కేంద్ర అధికారులు తమకు చెప్పారని ఆయన వివరించారు. దీనివల్ల నౌకలు చుట్టూ తిరిగి రావాల్సి వస్తోందని, అందువల్ల రెండు మూడు నెలల పాటు-యూరియా రాక ఆలస్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ ఏడాది -టె-ండర్లు కూడా చాలా ఆలస్యమయ్యాయని, చైనా నుంచి ఒక్క బస్తా యూరియా కూడా రాలేదని అన్నారు.తెలంగాణకు 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉండగా, కేవలం 7 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చిందని మంత్రి తెలిపారు. పెండింగ్‌లో ఉన్న యూరియా మొత్తాన్ని ఈ నెలలోనే ఇవ్వాలని కేంద్ర మంత్రులను కలిసి కోరామని ఆయన చెప్పారు. ఇందుకు స్పందించిన కేంద్ర ప్రభుత్వం వారం రోజుల్లో 40 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. అలాగే, రాబోయే రబీ కాలానికి అవసరమైన యూరియాను కూడా ముందుగానే ఇవ్వాలని కోరామన్నారు. తెలంగాణలోని యూరియా కంపెనీలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరామని, తద్వారా రోజుకు 10 వేల మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు వచ్చే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. యూరియా కొరతను అధిగమించేందుకు నానో యూరియా లిక్విడ్ రూపంలో అందుబాటులోకి వచ్చిందని, ఇది సాధారణ యూరియా కంటే బాగా